నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 345 | మంగళవారం, 12 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-






## డీజీపీ ఆనంద్‌పై.. సీఎం సీరియస్

### బండి భగీరథ్‌పై చర్యలేవీ?

ఇప్పటి వరకు దర్యాప్తు ఎందుకు చేయలేదు

తక్షణం కేసు విచారణ జరపాలని ఆదేశం

దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేసిన డీజీపీ

ప్రధాని టూర్ నేపథ్యంలో ఆలస్యమైందని వివరణ



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. మే 8న ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

వాస్తవ తెలంగాణ

## మాతో జట్టుకట్టండి అభివృద్ధికి సహకరిస్తాం

★సీఎం రేవంత్‌రెడ్డితో ప్రధాని మోడీ

★రూ.9,377 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ:** తెలంగాణ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామనీ, దానికి రాష్ట్ర ప్రభుత్వం తమతో జట్టు కట్టాలని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని రూ.9,377 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు వర్చువల్‌లో శంకుస్థాపనలు చేశారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భరోసా ఇస్తుందనీ, నిధుల కేటాయింపులో గత పదేండ్లలో గుజరాత్‌కు సమానంగా తెలంగాణకు కూడా నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి 'సీఎం గారూ...వింటున్నారా?' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో గుజరాత్‌కు కేటాయించిన నిధులతో పోల్చి చూస్తే, తెలంగాణకు తమ హయాంలోనే అత్యధిక నిధుల్ని ఇస్తున్నామని వివరించారు. అప్పటి కాంగ్రెస్ పాలనతో పోలిస్తే ఇప్పుడు తెలంగాణకు సగం నిధులే వస్తాయని చమత్కరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే బడ్జెట్ రూ. వెయ్యి కోట్లు కూడా దాటేది కాదనీ, కానీ ఇప్పుడు ఒక్క తెలంగాణకే రూ. 5,500 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు.మౌలిక సదుపాయాలు, హైవేల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నదనీ, దీనివల్ల తెలంగాణకు భారీ లబ్ధి చేకూరుతుందని వివరించారు. రాష్ట్రంలో సైబరాబాద్, వరంగల్ ప్రాంతాలకు అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ రెండూ ఉపాధి కేంద్రాలుగా మారుతున్నాయని తెలిపారు. సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) రంగాల్లో సైబరాబాద్ ప్రాజెక్టులు కీలకంగా మారాయని చెప్పారు. వరంగల్‌లో ప్రారంభించిన పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానికంగా భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 'తెలంగాణ వికసిస్తేనే దేశం వికసిస్తుంది' అనే నినాదంతో రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. తాను కూడా రాజకీయాలు మాట్లాడబోననీ, అయితే అభివృద్ధిలో తెలంగాణ చేరాల్సిన చోటుకి చేరలేదని అభిప్రాయపడ్డారు. దీనికోసం తమతో కలిసి పనిచేయాలని రేవంత్ సర్కార్‌కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్రమంత్రులు జీ కిషన్‌రెడ్డి, బండి సంజరు, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. (మిగతా 2లో..)

## స్పీకర్ ఎన్నికలో రాజకీయం

### టీవీకే విజయ్‌కు తొలి పరీక్ష

తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ ఎన్నికకు సర్వం సిద్ధం

డీఎంకే సీనియర్ నేత ఆర్.శక్కరపాణిని నిలబెట్టే అవకాశం

అన్నా డీఎంకేలోని అసంతృప్తిని అనుకూలంగా మార్చుకునే వ్యూహం

రేపు జరిగే స్పీకర్ ఎన్నికపై ఆసక్తి




## యావన్ హత్య కేసు..డీసీపీ రక్షితా మూర్తి వివరాలు వెల్లడి



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** సికింద్రాబాద్ చిలకలగూడ ప్రాంతంలో రెండు రోజుల క్రితం యావన్ అనే యువకుడు హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి కీలక విషయాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితా మూర్తి వెల్లడించారు. ఈనెల 7వ తేదీన సికింద్రాబాద్ చిలకలగూడ పీఎస్ ప్రాంతంలో జరిగిన యావన్ హత్య కేసులో 10 మంది నిందితులను అరెస్ట్ చేశామన్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టాం. కేసు విచారణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కేసులో సాయి కిరణ్ మొదటి నిందితుడు. అతడే యావన్ హత్యకు ప్లాన్ చేశాడు. అరెస్టైన వారిలో యువతి తండ్రి నరసింహ యాదవ్, బాబాయ్‌లు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ఉన్నారు. వీరితో పాటు అమ్మాయి బ్రదర్ పరమేష్ , అలానే ఓ మైనర్ కూడా ఉన్నాడు' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు ద్విచక్ర వాహనం మొబైల్ ఫోన్లు సీజ్ చేశాం. నిందితులకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించాం. అందులో రాహుల్, శివలకు గంజాయి పాజిటివ్ వచ్చింది' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు.

## స్పోర్ట్స్ బైక్ కారు ఢీకొని.. ఐదుగురు మృతి



**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** వేగంగా వెళ్తున్న కారు బైక్ ను ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకొని ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన మహబూబ్ నగర్ జిల్లాలోని పాలకొండ చౌరస్తాలో చోటు చేసుకుంది. కారు యూటర్న్ తీసుకుంటుండగా స్పోర్ట్స్ బైక్ కారు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణలో నేటి నుంచి గృహ గణన



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** జనాభా లెక్కల్లో కీలకమైన గృహగణన నేటి(మే 11) నుంచి రాష్ట్రంలో ప్రారంభమైంది. హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సస్ ప్రక్రియ జూన్ 9 వరకు కొనసాగనుంది. ఇంటి నంబర్, గదుల సంఖ్య, కుటుంబ వివరాలు, సౌకర్యాలు, వాహనాల సమాచారం, మొబైల్ నంబర్ వంటి వివరాలను ఈ సర్వేలో సేకరిస్తారు. ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయ నమోదు నిన్నటితో ముగిసింది. రాష్ట్రంలోని దాదాపు 1.30 కోట్ల కుటుంబాల్లో కేవలం 3% మాత్రమే స్వీయ నమోదు చేసుకున్నాయి.



# స్పీకర్ ఎన్నికలో రాజకీయం

## టీవీకే విజయ్‌కు తొలి పరీక్ష


- తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ ఎన్నికకు సర్వం సిద్ధం
- డీఎంకే సీనియర్ నేత ఆర్.శక్కరపాణి నిలబెట్టే అవకాశం
- అన్నాడీఎంకేలోని అసంతృప్తిని అనుకూలంగా మార్చుకునే వ్యూహం
- రేపు జరిగే స్పీకర్ ఎన్నికపై సర్వత్రా ఆసక్తి

**వాస్తవ తెలంగాణ** తమిళనాడులో నూతనంగా కొలువుదీరిన నటుడు విజయ్ ప్రభుత్వానికి తొలి రాజకియ సవాల్ ఎదురైంది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాకముందే మంగళవారం జరగనున్న స్పీకర్ ఎన్నికను అధికార, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వానికి పోటీగా ప్రతిపక్ష ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) తమ అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించింది. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ నేత ఆర్.శక్కరపాణిని డీఎంకే తమ స్పీకర్ అభ్యర్థిగా నిలబెట్టనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం . మంగళవారం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికను విజయ్ ప్రభుత్వ స్థిరత్వానికి తొలి పరీక్షగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమిళనాడు అసెంబ్లీలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. డీఎంకే 59 స్థానాలతో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించగా, అన్నాడీఎంకే 47 సీట్లతో మరో ముఖ్య ప్రతిపక్ష పాత్ర పోషించే అవకాశం ఉంది. అయితే, ఎన్నికల ఓటమి తర్వాత పళనిస్వామి నాయకత్వంపై అన్నాడీఎంకేలో అసంతృప్తి నెలకొందన్న ప్రచారం జరుగుతోంది. స్పీకర్ ఎన్నికల సమయంలో కొందరు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ లేదా ఓటింగ్‌కు గైర్హాజరయ్యే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రభుత్వ బలాన్ని పరీక్షించాలని డీఎంకే వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. అధికార టీవీకే పార్టీకి సీపీఐ, సీపీఎం, వీసీకే వంటి పార్టీలు బయటి నుంచి మద్దతు ఇస్తున్నాయి. మరోవైపు, సీఎం విజయ్ రెండు స్థానాల్లో గెలిచి, ట్రిచీ ఈస్ట్ స్థానానికి రాజీనామా చేయడంతో అసెంబ్లీలో ప్రస్తుతం ఒక స్థానం ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో స్పీకర్ ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

# మాతో జట్టుకట్టండి అభివృద్ధికి సహకరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

### శంకుస్థాపనలు...ప్రారంభోత్సవాలు




ప్రధాని నరేంద్ర మోడీ హెచ్ఐసీసీ వేదిక పైనుంచి వర్చువల్ పద్ధతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వాటిలో హైదరాబాద్–పనాజీ ఎకనామిక్ కారిడార్ (ఎన్‌హెచ్–167): గుడెబల్లూర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో చేపట్టనున్న 4 లేన్ల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో రూ. 2,360 కోట్లతో ఈ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కాజీపేట–విజయవాడ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులో భాగంగా రూ.1,250 కోట్లతో పూర్తి చేసిన వివిధ విభాగాల పనులను ప్రారంభించారు. కాజీపేటలో రూ.300 కోట్లతో నిర్మించిన అత్యాధునిక బైపాస్‌లైన్‌ను ప్రారంభించారు. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఆవరణలో రూ.1,700 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన పీఎం మిత్ర పార్క్‌ను జాతికి అంకితం చేశారు. హైదరాబాద్ మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.610 కోట్లతో నిర్మించిన అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్‌ను ప్రారంభించారు.





# మోదీకి ప్రామిస్ చేశా

## పవన్‌ని బాగా చూసుకుంటా

- పవన్ భార్య అన్నా పోస్ట్
- సోషల్ మీడియాలో పాటోలు వైరల్

ప్రధాని మోదీకి తాను ఒక ప్రామిస్ చేసినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ భార్య అన్నా లెజినోవా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ప్రధాని హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన విషయం తెలిసిందే. పవన్, ఆయన సతీమణి అన్నా కొణిదెల ప్రధానికి సాదర స్వాగతం పలికారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను అందుకు కారణాలేమిటని ప్రధాని ఆరా తీశారు. ఈసందర్భంగా పవన్ కుటుంబంతో కొంత సమయాన్ని గడిపారు. మోదీతో ఉన్న ఫొటోలను పంచుకున్న పవన్ భార్య 'ప్రధాని మా ఇంటికి వచ్చారు. ఎంతో ఆనందంగా ఉంది. ఈ రోజును జీవితంలో మర్చిపోలేను. నా భర్తను జాగ్రత్తగా చూసుకుంటానని ఆయనకు ప్రామిస్ చేశాను'' అని ఆ ఫొటోలకు క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ ఇంటికి వెళ్లిన విషయాన్ని తెలుపుతూ మోదీ కూడా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. పవన్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నానని.. ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.



# డీజీపీ ఆనంద్‌పై.. సీఎం సీరియస్

## బండి భగీరథ్‌పై చర్యలేవీ?

- ఇప్పటి వరకు దర్యాప్తు ఎందుకు చేయలేదు
- తక్షణం కేసు విచారణ జరపాలని ఆదేశం
- దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేసిన డీజీపీ
- ప్రధాని టూర్ నేపథ్యంలో ఆలస్యమైందని వివరణ

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. మే 8న ఫి ర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. దీంతో కేసు వివరాలను డీజీపీ సీవీ ఆనంద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని అన్నారు. ఈ క్రమంలో కేసు సగ్రమ విచారణ కోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి డీజీపీని ఆదేశించారు. దీంతో ఈ కేసు దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్టు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

వాస్తవ తెలంగాణ

### మైనర్ ఫిర్యాదు.. కేసు నమోదులో ఆలస్యం..

బండి భగీరథ్‌పై ఈనెల 8న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓ ఫిర్యాదు వచ్చింది. తనను భగీరథ్ వేధిస్తున్నారని, ఫోక్సో కింద కేసు నమోదు చేయాలని ఓ మైనర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇప్పటి వరకు భగీరథ్‌పై పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. ఈ అంశం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిం ది. కేంద్ర మంత్రి కుమారుడిని ప్రభుత్వమే కాపాడుతోందంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. దీంతో ఈ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. బండి భగీరథ్‌పై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నిస్తూ.. వెంటనే విచారణ ప్రారంభించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు

# ఉన్నోడికి ఒక న్యాయం, లేనోడికి ఒక న్యాయమా...?

**పోక్సో కేసులో నిష్పక్ష విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ....**





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పైన కేసు నమోదు అయ్యి మూడు రోజులైనా అరెస్టు చేయకుండా రాష్ట్ర హోం శాఖ మంత్రి, సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకుని కేసును నీరుగార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలపై జగద్గిరిగుట్ట లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడుపై పోక్సో కేసు నమోదైన నిందితుడిని అరెస్టు చేయాల్సి ఉన్న వారిని కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తా ఉన్నట్లు కనపడతా ఉంది. గంగుల కమలాకర్ చేతిలో బండి సంజయ్ మూడుసార్లు ఓడిపోయినాడు. రామ మందిరం పేరుతోనే బండి సంజయ్ గెలిచాడు తప్ప సొంత బలం ఏమీ లేదు 2018కి ముందు తన రాజకీయ భవిష్యత్తు కోసం బిక్షాటన చేస్తూ చందాలు వసూలు చేసిన బండి సంజయ్ కి నేడు వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చినయ్. నీ రాజకీయ చరిత్ర అందరికీ తెలుసు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసుకుంటూ, రేవంత్ రెడ్డి తో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ బిజెపి పార్టీని, ధర్మాన్ని తాకట్టు పెట్టుకుంటూ ముసలి కన్నీరు కారుస్తూ ఉన్నారు. ధర్మం పేరుతో నీవు చేసే బ్లాక్ మెయిల్ రాజకీయాలు టైం వచ్చినప్పుడు బయటపడతాయి. ఏనాటికైనా నిజాం బయటపడుతుంది. ముసలి కన్నీరు కాదు, దేవుని పేరు చెప్పడం కాదు, ధర్మం పేరు చెప్పడం కాదు, వెంటనే రాజీనామా చేయాలి. 18 సంవత్సరాల లోపు అమ్మాయిల మీద హనీ ట్రాప్ కేసు వర్తించదు. మైనర్ బాలికపై హనీ ట్రాప్ కేసు పెట్టడంలోనే బండి బండి సంజయ్ చేసే అధికార దుర్వినియోగం బయటపడతా ఉంది. అవును మేము కలిసి తిరిగినం, పార్టీలకు వెళ్లిన అంటూ బండి కుమారుడే ఒప్పుకున్నాడు. పోక్సో కేసును నీరుగాచేందుకు నాకు మాత్రం సెక్షన్లు పెట్టినారు. ప్రజలు ఆలోచన చేయాలే. దేశం పేరుతో, ధర్మం పేరుతో వచ్చే నాయకులను నమ్మొద్దు. అధికారం శాశ్వతం కాదు రేవంత్ రెడ్డి నిన్ను కాపాడుతాడు అనుకోవడం నీ భ్రమ. ప్రజాక్షేత్రంలో మీకు గుణపాఠం తప్పదు. కేంద్రంలో బండి సంజయ్ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పోలీసులను కబంధహస్తాల్లో పెట్టుకొని వారిని విచారణ చేయకుండా ఉల్టా బ్లాక్ మెయిల్ చేస్తా ఉన్నారు. మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిష్పక్షపాత విచారణ జరగాలంటే బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి. లేదంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బండి సంజయ్ను బర్త్ రఫ్ ఆఫ్ చేయాలి.బండి సంజయ్ కుమార్ బాలిక తల్లిదండ్రులను బ్లాక్ మెయిల్ చేసిండు అని స్పష్టంగా ఆధారాలు ఉన్నాయి. కాబట్టి ఈ కేసు ఎఫ్ఐఆర్ లో బండి సంజయ్ పేరును కూడా చేర్చాలి. దేశం, ధర్మం మీద గౌరవం అంటే బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి. బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పార్టీ బాధితుల పక్షాన అండగా ఉంటుంది. ఉన్నోడికి ఒక న్యాయం, పేదోడికి ఒక న్యాయమా...? నిష్పక్ష విచారణ జరగాలంటే బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి లేదంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బండి సంజయ్ ని వెంటనే బర్తరఫ్ చేయాలి. ఢిల్లీలో కుస్తీ, గల్లీలో దోస్తీ అన్నట్టు సాగుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాటకాలను త్వరలోనే బయట పెడతాం.

## సదాశివపేటలో విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్ ఏర్పాటు మండల విద్యాధికారి యన్ శంకర్







**నదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో సోమవారం ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంది కంది మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సదాశివపేటలో విద్యార్థుల కోసం సమర్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాధికారి యన్ శంకర్ తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థిని విద్యార్థులకు డాన్స్, ఆర్ట్, కుట్టు అల్లికలు, మెహిందీ పెట్టుకోవడం, ఆటలు ఆడుకోవడం మొదలైనవి ఉంటాయని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు వేసవికాలంలో ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి యన్ శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నందికంది ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, గ్రామ సర్పంచ్ స్రవంతి విజయ భాస్కర్ రెడ్డి ఉపసర్పంచ్ శివరాములు, ఏ.ఏ.పి.సి చైర్మన్ జ్యోతి, మరియు వార్డు మెంబర్లు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సదాశివపేట్ ప్రధానోపాధ్యాయురాలు జయసుధ ఉపాధ్యాయులు 6 నుండి 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో విద్యా వారోత్సవ ప్రారంభ సంబరాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా నేటి నుండి 17వ తేదీ వరకు జరిగే విద్యా వారోత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు. తారా కళాశాలలో ఇప్పటివరకు ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో విజయవంతంగా జాబ్ మేళా తో పాటు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపినారు. అదే విధంగా విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా మొదటి రోజు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వారితో అవగాహన ఒప్పందాన్ని చేసుకోవడం జరిగిందని తెలిపినారు. అవగాహన ఒప్పందంలో భాగంగా వచ్చే మూడు సంవత్సరాలలో కళాశాలను ప్లాస్టిక్ రహిత కళాశాలగా తీర్చిదిద్దుతామని, బిస్లరీ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలతో రీసైకిల్ చేసి ఎటువంటి పరికరాలను తయారు చేయవచ్చు వాలంటీర్లకు నేర్పడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాలలో నూతనంగా నిర్మించిన బీకాం బిఎస్ఎఫ్ఐ మరియు హెచ్ఆర్ విభాగాలకు సంబంధించి ఆరు క్లాస్ రూములను ఇనాగరేట్ చేయడం జరిగిందని తెలిపినారు. అదే విధంగా ఈరోజు లాల్ బహదూర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న విద్యా వారోత్సవాల కార్యక్రమానికి కళాశాల నుండి 150 మంది విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా వెళ్లడం జరిగిందని తెలిపినారు. కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఇటువంటి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలోభాగస్వాములను చేస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల ,డాక్టర్ జగదీశ్వర్ ,కామర్స్ విభాగ అధిపతి జ్యోతి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ రత్న ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, వివిధ శాఖల అధిపతులు అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి 4వ ప్లీనరీ మహా సభను జయప్రదం చేయండి..

**ప్రశ్నించే ప్రజ గొంతుక తెలంగాణ జన సమితి..**

**జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు భద్రగామా నాయి..**

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**







మేడ్చల్ జిల్లా కాప్ర మండలం తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు భద్రగామ ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ జన సమితి రాష్ట్ర 4 వ ప్లీనరీ హైదరాబాదులోని నెక్లెన్ రోడ్ జలవిహార్ వేదికగా జరుగుతుంది.ప్లీనరీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉద్యమకారులు నిరుద్యోగులు లు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ జన సమితి కీ రోల్ ప్లే చేయనుంది. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజ గొంతుక నిలుస్తుంది అని జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు భద్రగామా నాయి తెలిపారు.

## అనాధికారిక విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి: రవి రాజ్ రాథోడ్




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం అనుమతులు, గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ బీ ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో విద్యను వ్యాపారంగా మార్చి కొంతమంది నిర్వాహకులు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు (=వఎశీస్త్రఅఓఆశీఅ) లేకుండా, నకిలీ బోర్డులు మరియు తప్పుడు ప్రచారాలతో అనేక విద్యాసంస్థలు అమాయక తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు.అధిక ఫీజులు, సరైన మౌలిక వసతుల లేమి, అర్హత కలిగిన ఉపాధ్యాయుల కొరత, భద్రతా ప్రమాణాల పాటించకపోవడం వంటి అంశాలు విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. విద్యా హక్కు ప్రతి విద్యార్థికి సమానంగా అందాల్సిన సమయంలో, కొంతమంది నిర్వాహకులు దానిని డబ్బు సంపాదించే సాధనంగా ఉపయోగించడం దురదృష్టకరమని అన్నారు.ప్రభుత్వం జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి, అనధికారికంగా నడుస్తున్న పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆయన కోరారు. గుర్తింపు లేని పాఠశాలలను వెంటనే మూసివేయడంతో పాటు, తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాల తమ అనుమతులు, గుర్తింపు పత్రాలు మరియు ఫీజు వివరాలను ప్రజలకు స్పష్టంగా ప్రదర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్య మరియు తల్లిదండ్రుల విశ్వాసాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. “విద్య అనేది సేవగా ఉండాలి గానీ వ్యాపారంగా మారకూడదు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడకుండా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి” అని రవి రాజ్ రాథోడ్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వం మాది.. అభివృద్ధి చేసే బాధ్యత మాది..!

## నిధుల మంజూరు, అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు. ఎం పి ఆర్. ఉప్పల్, ఈసీఐఎల్ ప్రాంతాలలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం







**వాస్తవ తెలంగాణ** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గానికి రూ.కోట్లాది నిధులను తెస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, కుషాయిగూడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలు అప్‌గ్రేడెషన్ కోసం రూ.37.10 కోట్ల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యం అయిందన్నారు. దీంతోనే కృతజ్ఞతగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసినట్టుగా చెప్పారు. ఉప్పల్, ఈసీఐఎల్ ప్రాంతాలలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేపట్టారు.

రెండు ప్రాంతాలలో జరిగిన పాలాభిషేక కార్యక్రమానికి పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంత ప్రచారం చేసుకున్నా, ఎన్ని రకాల మాయమాటలు చెప్పిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌రెడ్డి గారినే నమ్ముతారని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కావాలన్నా, స్థానిక సమస్యల పరిష్కారం కావాలన్నా నేరు నన్ను లేదా మా పార్టీ డివిజన్ అధ్యక్షులను కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి ,పావని రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త అంజి రెడ్డి,సీత రామ్ రెడ్డి ,రాజేందర్ ,కాప్రా,చెర్లపల్లి ,మల్లాపూర్, ఏ ఎస్ రావు నగర్,మీర్పేట్ హెచ్ బి కాలనీ అధ్యక్షులు నాగ శేషు ,కాశెట్టి ప్రసాద్ ,పోలేపక అంజయ్య,కప్రా సాయి గౌడ్,వెంకట్ రెడ్డి జిల్లాకార్యవర్గ సభ్యులు దండల్లా మురళి ,సురేష్,పాకాల రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,పూర్ణ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణానికి కృషి చేసిన చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డికి ఘన సన్మానం



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలంలో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పిన హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా పూర్తికావడంతో దేవాలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి ని సామాజిక సేవా కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు, సామాజిక సేవా కార్యకర్త, కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం భక్తి, ఆనందోత్సాహాల నడుమ సాగింది. ఈ సందర్భంగా తుడుం శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణ మహోత్సవాలను నిర్వహించడం వెనుక చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి పట్టుదల, కమిటీ సభ్యుల అహర్నిశల శ్రమ కారణమని పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణం కేవలం ఒక నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాకుండా, భక్తుల విశ్వాసాలను, ఆధ్యాత్మిక సంప్రదాయాలను మరింత బలపరిచే మహత్తర యజ్ఞంగా నిలిచిందన్నారు. పునర్నిర్మాణ కార్యక్రమం ప్రారంభం నుంచి మహోత్సవాల ముగింపు వరకు ప్రతి అంశాన్ని శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేశారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడం, వేదపండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం, వేలాదిమంది భక్తులు పాల్గొనేలా సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు ఆలయ నిర్వహణ కమిటీ నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. అలాగే హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ రామచంద్రారెడ్డి



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 11** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం లోని సారా పల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య సోమ వారం అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నంది కంటి రామచంద్రారెడ్డి మృతుని కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయాన్ని అందించారు అనంతరం మాట్లాడుతూ కుటుంబ సభ్యులు అధైర్య పడుద్దని భరోసా కల్పించారు మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి నరసింహులు, వార్డ్ సభ్యులు నాగుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల బకాయిలు వెంటనే చెల్లించి

### రూ.18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలి – సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జె.చంద్రశేఖర్





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్లకు మార్చి, ఏప్రిల్ నెలల పెండింగ్ పారితోషికాలను వెంటనే విడుదల చేసి, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు జమయ్యే విధానం అమలు చేయాలని సీఐటీయూ మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జె. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లు కనీస ఉద్యోగ భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి, ఏప్రిల్ నెలల పారితోషికాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే బకాయిలు చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని, కేంద్రం పెంచిన రూ.1,500 అదనపు పారితోషికాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2021 పీఆర్సీ ఎరియర్స్‌తో పాటు లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రసూతి సెలవులు, ప్రమోషన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్, ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ జిల్లా కమిటీ గౌరవధ్యక్షుడు ఉన్నికృష్ణ, అధ్యక్షురాలు అనిత, ప్రధాన కార్యదర్శి రేవతి కళ్యాణి, జిల్లా నాయకులు కోమలత, శంకరమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి మాజీ డిప్యూటీ స్పీకర్ ద్మాదేవేందర్ రెడ్డి




**వాన్తవ తెలంగాణ న్యూన్ వెదక్ ప్రతినిధి ఆంజనేయులు** హవేలీఘన్పూర్ మండలంలోని శ్రీ పోచమ్మ అమ్మవారి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ పోచమ్మ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడంలో ఇలాంటి ఉత్సవాలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల సాయిలు, నాయకులు రామచంద్రారెడ్డి, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు సీనియర్ నాయకుల లక్ష్మారెడ్డి,మల్లుపల్లి సర్పంచ్ ఇమ్మడి నరేష్, హవెలిఘనపూర్ గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, కుర్మ పోచయ్య, గుండ.సత్యనారాయణ, శ్రీపాల్,నల్ల లక్ష్మీనారాయణ, నోముల శ్రీకాంత్, కమ్మరి ఆంజనేయులు, దొమ్మాట రవీందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిపడ్ పల్లి గ్రామంలో మెతడిస్ట్ సంఘం ఆధ్వర్యంలో సువార్త కూడికల పత్రిక ఆవిష్కరణ



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి అనీల్ కుమార్** //సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం పీపడ్ పల్లి గ్రామంలో రక్షణ కుటుంబాల ఆశీర్వాద సువార్త కుడికల పత్రిక ఆవిష్కరణ పీపడ్ పల్లి గ్రామంలోని మెథడిస్ట్ చర్చిలో మే నెల 23, 24 తేదీలలో నిర్వహించబడును రక్షణ కుటుంబాల ఆశీర్వాద సువార్త కుడికల కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికలు మరియు కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమం స్థానిక సంఘకాపరి పాస్టర్ రవీందర్ ,పాస్టర్ సంజీవ్ ,లెమన్ యం. ప్రభాకర్, స్టార్ యూత్ ప్రెసిడెంట్ యమ్ రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ యాగ్రోల అనిల్ కుమార్, మరియు సంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కుడికల ద్వారా విశ్వాసం, ప్రేమ మరియు ఆత్మీయత పెంపొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొన్నయిల దుర్గప్ప, యం,సంజీవ్, యం,విజయ్, జె.కిష్టప్ప ఏర్రోల రాజు, ఏర్రోల సుదర్శన్, యం.పౌలు, యం .మోహన్, , జనొల్ల అనిల్ కుమార్, దేవదానం, ప్రశాంత్, యం. సునీల్ ,యం.సుమన్,యం. శ్రీను, మధుకర్, జె.మాణిక్యం , యగ్రొల సునీల్,తదితరులు పాల్గొన్నారు.అలాగే రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల భక్తులకు ఈ కుడికలకు ఆహ్వానం పలుకుతూ, ఈ ఆధ్యాత్మిక సమావేశం ద్వారా ప్రతి కుటుంబం దేవుని ఆశీర్వాదాలు పొందాలని ప్రార్థన చేయటం జరిగింది.

# నాగారం ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం:






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి ఆర్ట్ అండ్డ క్రాఫ్ట్, పర్సనాలిటీ డెవలప్మెంట్, కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ఇంగ్లీష్ ,యోగ మరియు లైఫ్ స్కిల్స్ మొదలగు అంశాలతో కూడిన వేసవి సెలవులలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సి రాములు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జమదగ్ని మాట్లాడుతూ మండలం లోనే నాగారం, రాంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు. సమ్మర్ క్యాంప్ ను ఉపయోగించుా కోవాలని, తమ పిల్లలను వచ్చే ప్రయత్నం చేస్తానని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్స్టక్టర్,పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అరవింద్ కుమార్,మాలోత్ నాయక్,వందన, వరమ్మా, సంధ్యా రాణి, సుమతి, రమా సత్యశ్రీ, గాయత్రీ, సంజయ్ రాణీ, కౌసల్య, పద్మా లు పాల్గొన్నారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి..

## కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలి

## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన మైనర్ బాలిక లైంగిక దాడి ఆరోపణల కేసులో పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని అతడిని అరెస్టు చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మైనర్ బాలికపై జరిగిన ఘటన అత్యంత దారుణమైందని, ఇలాంటి సంఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయని అన్నారు. బాధితురాలు చిన్నారి కావడంతో ఈ కేసును అత్యంత సున్నితంగా తీసుకుని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సాధారణ ప్రజలపై ఒక విధంగా -- అధికార పార్టీల నాయకుల కుటుంబ సభ్యులపై మరో విధంగా వ్యవహరించడం సరికాదని స్పష్టం చేశారు.బండి భగీరథ్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. తన కుమారుడిని రక్షించేందుకు బండి సంజయ్ కుమార్ తన పదవి ప్రభావాన్ని ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వమే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతోందని ఆరోపించారు. నిందితుడు ఎవరి కుమారుడైనా చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వం నిరూపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు న్యాయం జరగకపోతే మహిళలు, చిన్నారుల భద్రత ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం నేరాల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒక కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి తన కుటుంబ సభ్యుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పదవిలో కొనసాగడం సరికాదన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ముందుగా ఆయన పదవి నుంచి తప్పుకోవాలని పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు నత్తి దశరథ్









**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 11** చౌటకూర్ మండల కేంద్రంలో పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ డబ్బులు సద్వినియోగం చేసుకోవాలని చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్ అన్నారు సోమవారం మండల కేంద్రమైన చౌటకూర్ రైతు వేదికలో పలు గ్రామాల చెక్కులను కాంగ్రెస్ సర్పంచులు నాయకుల అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల ను పంపిణీ చేశారు కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి చక్రియల్ సర్పంచ్ అనసూయ రాజశేఖర్ శివంపేట సర్పంచ్ సంధ్య మల్లికార్జున్ గౌడ్ వెంకట కిష్టాపూర్ సర్పంచ్ గణేష్ ప్రభాకర్ రెడ్డి మల్లారెడ్డి సునీత అశోక్ మైపాల్ రెడ్డి సంజయ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్

## కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయి రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని కొనుగోలుకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని రవాణాలో జాప్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు, అన్లోడింగ్ లో సమస్యలు తలెత్తకుండా మిల్లర్ల సమన్వయంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కొల్చారం మండల కేంద్రంలోని ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలు, గన్ని బ్యాగ్ లు సరిపడా పంపిస్తున్నారా లేదా?కేంద్రాలకు కేటాయించిన లారీలు వస్తున్నాయా? లేదా? అలాగే నమోదు అయిన ఓపీఎంఎస్ వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు 13 లారీల ధాన్యం ఈ సెంటర్ నుండి సత్య సాయి రైస్ మిల్లుకు తరలించడం జరిగిందని ఈ సెంటర్లో హమాలీల కొరత లేదని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో 50మంది చిన్నారులకు సైకిల్స్ పంపిణీ చేసిన జగ్గారెడ్డి









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి పట్టణంలోని 50 మంది చిన్నారులకు సోమవారం రోజునజగ్గారెడ్డి సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ వేసవి సెలవుల్లో ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి చిన్నారులకు సూచించారు. ఎండలో సైకిల్స్ తొక్కవద్దన్నారు. తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకున్న చిన్నారులకు విడతల వారీగా సైకిల్స్ పంపిణీ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు 320 సైకిల్స్ పంపిణీ పూర్తయింది. మరో 600సైకిల్స్ పంపిణీ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జార్జ్, చిద్రుప్ప రఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ స్టాండింగ్ సర్వీస్ అవార్డు అందుకున్న జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్....






**వాస్తవ తెలంగాణ** ఈ పురస్కారం ప్రజలు, రక్తదాతలకే అంకితం... పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా జీడిమెట్ల లో తలసేమియా బాధిత చిన్నారుల కొరకు తల సేమియా సొసైటీ సభ్యులు సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తల సేమియా సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక పురస్కారం.... శాంతి భద్రత పరిరక్షణలోనే కాకుండా సామాజిక బాధ్యతలోనూ జీడిమెట్ల పోలీసులు ఆదర్శంగా నిలిచారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన భారీ రక్తదాన శిబిరం ద్వారా ఎంతోమంది తరసేనియా బాధిత చిన్నారులకు ప్రాణదాతలుగా నిలిచారు. ఈ విశేషణ సేవకు గుర్తింపుగా హైదరాబాద్ తల సేమియా సొసైటీ వారు జీడిమెట్ల పోలీసులకు ప్రతిష్టాత్మక ఔట్ స్టాండింగ్ సర్వీస్ అవార్డును అందజేశారు.

**భారీ రికార్డు స్థాయిలో రక్త సేకరణ ..**

గతంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేయడం జరిగింది. అత్యధికంగా 423 యూనిట్ల రక్తాన్ని సేకరించి. రికార్డు సృష్టించారు. సేకరించిన ఈ రక్తాన్ని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమయ్యే ఎంతో మంది పేద చిన్నారులకు అందించారు.

**అత్యధిక యూనిట్లు సేకరించినందుకే అవార్డు**

ప్రతి ఏటా ప్రపంచ తల సేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యధిక మొత్తంలో రక్త యూనిట్లను సేకరించి రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన వారికి తల సేమియా సొసైటీ ఈ అవార్డును అందజేస్తుంది ఇందులో భాగంగానే ఈ సంవత్సరం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా రక్తం సేకరించినందుకు గాను వారి ఈ అవుట్ స్టాండింగ్ సర్వీస్ అవార్డును అందజేసి సత్కరించారు. **అందరి సహకారంతోనే ఈ ఘనత సీఐ గడ్డం మల్లేష్**

ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడం పట్ల జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి ప్రధాన కారణమైన జీడిమెట్ల ప్రాంత ప్రజలందరికీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన దాతలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ఏర్పాటు చేయడానికి సహకరించిన దాతలకు శిబిరాన్ని ఈ స్థాయిలో నిర్వహించడానికి నిరంతరం మార్గ నిర్దేశం చేసిన ఉన్నత అధికారులు , మీడియా మిత్రులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తల సేమియా చిన్నారుల కోసం జీడిమెట్ల పోలీసులు చూపిన చొరవతో ఎంతోమంది ప్రశంసలు అందజేశారు. స్థానిక ప్రజలు మేము కూడా మా వంతు సేవలు అందిస్తామని జీడిమెట్ల పోలీసుల స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని కోరారు.

## పంచముఖ హనుమాన్, నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** సోమవారం 125 - గాజుల రామారం డివిజన్ మహాదేవ పురం శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన పంచముఖ హనుమాన్, నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై పంచముఖ హనుమాన్ ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శక్తికి, పరాక్రమానికి ప్రతీక పంచముఖ హనుమాన్ అని, పంచముఖి హనుమాన్ స్వామి వారి ఆశీస్సులు భక్తులపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుగ్యాల సాయి ప్రసాద్, రవీందర్ రెడ్డి, సింహాచలం, ప్రభాకర్ రెడ్డి, నవీన్, రంగారావు, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్, ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, బోయిని మహేష్, చిన్నా చౌదరి, సాయిబాబా, రాములు గౌడ్, నవీన్, మహేష్, శ్రావణ్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయిం చారు.సోమవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.రోడమేస్త్రీ నగర్ వాసులు రఫియా బేగమ్ కి రూ. 35,000/- గాజులరామారం వాసులు పెరుమల్ల రవి కి రూ. 35000, మొహమ్మద్ రుక్ఉ ద్దిన్ కి రూ. 27,500/- దుండిగల్ వాసులు గైక్వార్డ్ రాజు గారికి రూ. 54,000/- జగద్గిరిగుట్ట వాసులు ఫాతీమా గారికి రూ. 60,000/- సుభాష్ నగర్ వాసులు ముంతాజ్ బేగమ్ గారికి రూ. 60,000/- గాలులరామారం వాసులు నేమూరి శ్రీనివాస్ గౌడ్ కి రూ. 37,500/-దూలపల్లి వాసులు హిమ బిందు సురకాంతి కి రూ. 42,000/- కుత్బుల్లాపూర్ వాసులు కమ్మరి బ్రహ్మయ్య కి రూ.50,000/- ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ......... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతు ందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కైజర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**ఎంఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ కారుణ్య హాస్పిటల్ సౌజన్యంతో 200 మందికి పైగా వైద్య పరీక్షలు.**










**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. సోమవారం కైజర్ నగర్ లోని 2దీఎఖ డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ వేదికగా ఎంఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో, కారుణ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ మణిరత్నం (జనరల్ సర్జన్) సౌజన్యంతో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.వైద్య సేవలు - స్పందన: కైజర్ నగర్ 7వ బ్లాక్, షాపు నంబర్ 4, 5లలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా స్థానికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణిరత్నం మాట్లాడుతూ.. సామాన్యులకు నాణ్యమైన వైద్యం చేరువ చేయాలన్న ఉద్దేశంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో ఆరోగ్ హెల్త్ సెంటర్, వీచీ= మెడికల్ సేవలు అందుబాటులో ఉంటాయని, డాక్టర్ నరేంద్ర ఇక్కడ సేవలందిస్తారని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, ప్రెసిడెంట్, సెక్రటరీలతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రావుల శేషగిరి, దూదిమెట్ల సురేష్ రెడ్డి, రాజందర్ రెడ్డి, ద్వారంపూడి నాగిరెడ్డి, గుబ్బల లక్ష్మినారాయణ, పోలె శ్రీకాంత్, సంగం వీరేష్ గుప్తా, లోచారం వెంకటరమణ, వట్టం విష్ణు వర్ధన్ గుప్తా, నక్క భరత్, కనకటల శివ తదితరులు పాల్గొన్నారు. సొసైటీ పరిధిలోని నిరుపేదలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎంఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బంగారం.. కొనొద్దు!

## ఏడాది పాటు ఓపికపట్టండి

- పశ్చిమాసియాలో యుద్ధంతో కష్టకాలం
- దేశీయ వస్తువులు కొనుగోలు చేయాలి
- విదేశీ నిధులకు పొదుపు మంత్రం
- డిజిల్, పెట్రోల్ వాహనాలు వద్దు
- ఈవీలకు కేంద్ర ప్రభుత్వం ఆఫర్ ఇస్తోంది
- ఆడంబరాలు తగ్గించండి.. విదేశీయానం మానండి
- భారత్ స్వాలంబనకు మోదీ దశమ సూత్రాలు

ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని దేశాలు పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావంతో అల్లాడిపోతున్నాయి. ఆయిల్ కోసం గల్ఫ్ దేశాలపైన ఆధారపడే దేశాల పరిస్థితి దారుణంగానే ఉంది.. యుద్ధ కారణంగా ఆయిల్ ధరలు అకాశాన్ని అంటుతున్నాయి.. దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపడంతో ఎరువులకు గడ్డుకాలం వచ్చింది.. వంట నూనెకు, బంగారానికి కూడా సెగ తగిలింది.. ఇప్పుడు వాటన్నింటికి దిగుమతి చేసుకోవాలంటే డాలర్లలోనే చెల్లించాల్సిన స్థితి.. దీంతో విదేశీ నిల్వలు తరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రదాని మోదీ దశమ సూత్రాలను పాటించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. వాటిని పాటించడం వల్ల విదేశీ నిల్వలను కాపాడుకుంటామని అభిప్రాయ పడ్డారు.. ప్రజలంతా పొదుపు మంత్రం పాటించాల్సిదేనన్నారు.. ఆడంబారలకు చేసే వ్యయం తగ్గించాలని, బంగారాన్ని ఏడాది పాటు కొనకుండా నియంత్రణ పాటించాలని సూచించారు. విదేశీ మారకంలో అత్యధికగా శాతం ఆయిల్‌కే వెచ్చిస్తున్నామని అన్నారు. అందుకే పెట్రో, డీజిల్ వాహనాల వాడకం తగ్గించాలన్నారు.. ఈవీ వాహనాలతో పాటు ప్రజా రవాణ వ్యవస్థను వినియోగించుకోవాలని కోరారు.

వాస్తవ తెలంగాణ




## మోదీ దశమ సూత్రాలు..

1. ఎడాపెడా బంగారం కొనొద్దు.. మన బంగారం దేశంలోనే ఉండాలి. దిగుమతులపై ఆధారపడడం తగ్గించాలి.
2. పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలి.. ఇందనాన్ని ఆదా చేద్దాం. దేశాన్ని బలపరుద్దాం.
3. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలి.. పర్యావరణాన్ని కాపాడుతూ, భారత భవిష్యత్తును నిర్మిద్దాం.
4. వర్క్ ఫ్రమ్ హోం, ఆన్‌లైన్ మీటింగ్స్‌కు ప్రాధాన్యం.. సమయం, ఇంధనం ఆదా అవుతాయి. కాలుష్యాన్ని కూడా తగ్గించగలుగుతాం.
5. విదేశీ పర్యటనలు తగ్గించాలి. అత్యవసరమైతేనే విదేశీ ప్రయాణాలు. దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుద్దాం.
6. వంట నూనెల వినియోగం తగ్గించాలి.. తక్కువ వాడకం.. ఆరోగ్యకరమైన జీవితం.. దిగుమతులపై ఆధారపడటం తగ్గింపు.
7. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి.. సహజ ఎరువులు వాడదాం. మన భూమిని సంరక్షిద్దాం.
8. సోలార్ పంపులను వాడాలి.. సోలార్ శక్తిని ఉపయోగిద్దాం. విద్యుత్‌ను ఆదా చేద్దాం.
9. స్వదేశీ వస్తువులను ప్రాధాన్యం ఇవ్వాలి .. దేశంలో తయారైన వస్తువులను కొనుగోలు చేద్దాం. దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుద్దాం.
10. మధ్య తరగతి ప్రజలు ఆడంబరాలు తగ్గించాలి.. అవసరంలేని ఖర్చులు తగ్గించి, ఆడంబరాలకు దూరంగా ఉండండి. పొదుపే భవిష్యత్తుకు భరోసా.

# ప్రజలను.. నియంత్రిస్తారా?

## మోదీ దశమ సూత్రాలపై రాహుల్ ఆగ్రహం

- ఏం కొనాలి, ఏం కొనకూడదు
- ఎక్కడికి వెళ్లాలి, ఎక్కడికి వెళ్లకూడదు
- ప్రజలు ఏం చేయాలో వారికి స్వేచ్ఛ లేదా?
- ప్రభుత్వ వైఫల్యాలకు ఇవే నిదర్శనం
- మోదీపై మండిపడ్డ కాంగ్రెస్ అగ్రనేత




**వాస్తవ తెలంగాణ** బంగారం కొనొద్దని, పెట్రోల్ వినియోగం తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రజలను త్యాగాలు చేయమని మోదీ పిలుపునిస్తున్నారని.. బంగారం కొనొద్దని, విదేశాలకు వెళ్లొద్దని, పెట్రోల్ తక్కువ వాడాలని, ఫెర్టిలైజర్, కుకింగ్ ఆయిల్ వాడకం తగ్గించాలని.. ఉద్యోగులు మెట్రో వాడాలని.. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోంకు ప్రియారిటీ ఇవ్వాలని మోదీ పిలుపునివ్వడం ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని రాహుల్ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ దేశాన్ని ఏ స్థాయికి వెనక్కి తీసుకెళ్లారో ప్రజలు గమనించాలని రాహుల్ సూచించారు. ఏం కొనాలి, ఏం కొనకూడదు, ఎక్కడికి వెళ్లాలి, ఎక్కడికి వెళ్లకూడదు.. ఇలా ప్రతిసారీ జవాబుదారీతనాన్ని గాలికొదిలేసి.. మీరే భరించాలని ప్రజల మీదకు బాధ్యతలను నెట్టేయడం మోదీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని రాహుల్ విమర్శించారు. ఇలా ఇన్నేళ్లుగా సంక్షోభం తలెత్తిన ప్రతిసారీ రాజీపడిన ప్రధానికి దేశాన్ని పాలించడం ఇకపై సాధ్యం కాదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. దేశ ప్రజలకు మోదీ చేసిన సూచనలను విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శించాయి. మోదీ ప్రభుత్వ అసమర్థతకు ఆయన చేసిన సూచనలు అద్దం పడుతున్నాయని విపక్షాలు ఎద్దేవా చేశాయి. రాజీపడిన ప్రధాని మోదీ.. దేశాన్ని నడపడం కష్టమన్నారు. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైనే నెట్టేస్తున్నారని, ఆయన మాత్రం జవాబుదారీతనం నుంచి తప్పించుకుతిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సోమనాథ్ ఆలయంలో.. అమృత్ మహోత్సవం

## వేడుకలలో పాల్గొన్న ప్రధాని మోదీ

- ప్రత్యేక పూజలు చేయించిన ప్రధాని
- సోమనాథ్‌లో భారీ రోడ్ షో

ప్రధాని మోదీ గుజరాత్ పర్యటనలో భాగంగా సోమవారం సోమనాథ్ ఆలయ పునఃప్రారంభ 75 ఏళ్ల వేడుకల్లో పాల్గొన్నారు. జ్యోతిర్లింగ క్షేత్రమైన సోమనాథ్‌లో అమృత్ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ చారిత్రక ఘట్టాన్ని చూసేందుకు దేశం నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు. మోదీ రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయాయి. ఈ వేడుకలు భారతీయ సంస్కృతి వారసత్వానికి ప్రతీకగా నిలిచాయి. ఈ సందర్భంగా మోదీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు.



### జనసంద్రాన్ని తలపించిన భారీ రోడ్ షో

ఆలయానికి వెళ్లే ముందు ప్రధాని సోమనాథ్ వీధుల్లో భారీ రోడ్ షో నిర్వహించారు. సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో ప్రజలు నీరాజనాలు పట్టారు. వివిధ రాష్ట్రాల కళాకారులు తమ ప్రదర్శనలతో రోడ్ షోలో సందడి చేశారు. జై సోమనాథ్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. భద్రతా ఏర్పాట్ల మధ్య సాగిన ఈ ప్రయాణంలో మోదీ అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

### 11 పుణ్యక్షేత్రాల జలాలతో పవిత్ర కుంభాభిషేకం

ఆలయంలో మోదీ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు ధ్వజ పూజ నిర్వహించారు. దేశంలోని ప్రధాన 11 పుణ్యక్షేత్రాల నుండి తెచ్చిన పవిత్ర జలాలతో స్వామివారికి అభిషేకం చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆకాశం నుండి హెలికాప్టర్లు ఆలయంపై పూల వర్షం కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 1951లో ప్రారంభమైన ఈ ఆలయ వైభవాన్ని చాటిచెప్పేలా వేడుకలు సాగాయి.

